రిక్షావాలా కథ.....

★

* రచన : శ్రీ శంగడం నరసింగరావు, *

రిక్షా నాయకుడు రంగన్నకు లేని వ్యసనమంటూ లేదు, గొడుగు పట్టగల చాకచక్యం గలవాడు రంగన్న.
జూదం - త్రాగుడు. తిరుగుడూ - స్త్రీలోలత్వం. ❦ ❦ ❦

అయితే చాలా యుక్తిపరుడు. తను రిక్షా త్రొక్కినా, త్రొక్కకపోయినా తన రోజు కూలి సంపాదించే తెలివి తేటలు రంగన్నకు ఆ భగవంతుడు ప్రసాదించాడు. ప్రసాదించాడనే కంటే తనే ఆ తెలివి, యుక్తి నేర్చుకున్నాడంటే న్యాయమేమో. మనిషి తిరుగుబోతూ, త్రాగుబోతూ అయినా మాట మీద నిలబడే నికార్సైన మనిషి. గ్రామంలో చిన్న, పెద్ద, ఏ వ్యాపారి, ఏ రైతు, ఏ నాయకుడు యింట్లో ఏ కార్యం జరిగినా అక్కడ రంగన్న ప్రత్యక్ష మౌతాడు. ఎవరు ఏ పని చెప్పినా బాధ్యతతో ఆపని పూర్తి చేస్తాడు. అందువలననే గ్రామంలోని అందరిదగ్గర మంచిగా వుంటూ తన కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు.

ఎన్నికలొచ్చాయంటే రంగన్నకు ఒంటినిండా పనే. ఎన్నికలు తేదీలు ప్రకటించిన దగ్గర్నుండి ఎన్నికలు పూర్తయ్యేవరకూ ప్రతీరోజూ పండగే రంగన్నకు. అయితే ఎన్నికల్లోని డబ్బును తను ఒక్కడే తినేయాలనే నీచస్వభావంగలవాడు కాదు. సాటి రిక్షా కార్మికులందరికీ నయాపైసలతో సహా న్యాయంగా పంచే స్వభావంగలవాడు. కానీ ఈ రాజకీయ నాయకుల దగ్గర ఎలా ఎక్కువ డబ్బు గుంజాలో తెలుసు. ఏ ఎండకా పోలింగ్ జరగటానికి నెలరోజులుంది. ఎలక్షన్లలో పోటీ చేస్తున్న కాబోయే యమ్మెల్యేలంతా పకడ్బందిగా తిరుగుతున్నారు. రోజుకొకరు గ్రామంలో మీటింగులూ అర్ధరాత్రి అతి రహస్య సమావేశాలూ, నాయకుల యిండ్లలో మందు పార్టీలు మంచి మజ్జిరంగా జరుగుతున్నాయి.

గ్రామంలోని మునసబు, కరణం, ప్రసిడెంటు, కమిటీ మెంబర్లు, మరియు గ్రామంలో మాటల్లో పలుకుబడిగల వారితోనూ, మోతుబరీ వాళ్ళతోనూ సమాలోచనలూ మంతనాలూ జరిగిపోతున్నాయి.

ఎలక్షన్లలో నిలబడ్డ ఓ అప్పారావు రిక్షా నాయకుడైన రంగన్నను యింటి దగ్గర వంటరిగా కలుసుకొని 'ఒరేయ్ రంగన్నా! నేను కూడా ఈ యమ్మెల్యే సీటుకు పోటీ చేస్తున్నానురా. అందుచేత నేను నిల్చునట్టు మరి మన చుట్టు ప్రక్కలవున్న యీ చిన్న చిన్న గ్రామాల వాళ్ళకూ అందరికీ తెలియాలి గదా అందుకు రేపు మన వూళ్ళో ఓ బహిరంగ సభ ఏర్పాటు చేద్దామని అనుకుంటున్నాను. ఆ బహిరంగసభకు మన మాజీ మంత్రి గారు, మన సమితి ప్రసిడెంటుగారు, గ్రామ ప్రసిడెంటు, మునసబు, కరణం అంతా వస్తున్నారు. వాళ్ళ ఆధ్వర్యం

లోనే ఈ సమావేశం ఏర్పాటు చేస్తున్నాం. ముఖ్యంగా చెప్పాలంటే వాళ్ళే నన్ను నిచ్చోబెట్టారు అందువలన యింతకూ నే చెప్పొచ్చేదేంటంటే రేపు సాయంకాలం జరిగే సమావేశానికి మీ రిక్షావాళ్ళ తరపున నువ్వు నాయకడివిగా వుండి, నువ్వు ముందు నడిచి, నీకెనక మీ రిక్షావాళ్ళ నందరినీ నిల్చునేటట్లుచేయి. రేప్రొద్దున్న నేను యమ్మెల్యేని అయ్యాక మీకు తలో ఒక రిక్షా కొనుక్కోటానికి గవర్నమెంటు దగ్గర్నుంచి మీకు అందరకూ లోనులు యిప్పించి రిక్షాలుకొనిపిస్తాను. ఇంకా ఏదో చెప్పబోతూండగా రంగన్న మధ్యలో నే అందుకుని.

'సార్ ! తమరు ధర్మపెభువులు. అప్పిప్పిత్తారు. కానీ ఆ అర్వు చేరేవరకూ నెలనెలకీ వోయిదాలు చెల్లించాలి గదండి. కూలాడితేగాని కుండెక్కవి బతుకులు మావి. పొద్దస్తమానం రిక్షాత్రొక్కి రెక్కలు ముక్కలు చేసుకుని కండలు పిక్కలు కరిగించి చెమటోర్చి కాల్రూపాయలు సంపాదిత్తే ఆయాళ కడుపునిండా గంజిగిళ్ళైనా దిగుతాయి. లేపోతే అదీ కరువే.

మరి అలాటప్పుడు నెలనెలా వోయిదాలు ఎట్లా కట్టాంసార్ ! అన్నాడు అమాయకంగా

ఆ మాటలకు అప్పారావు ఓ చిన్న నవ్వు నవ్వి 'ఓరేయ్ రంగా ! అయ్యన్నీ నీ కెందుకురా. అళ్ళందరి విషయం ఎలాగున్నా నీ విషయంలో మాత్రం నేనున్నానుగా. అదంతా నేను చూసుకుంటాను'.

ఆమాటలకు రంగన్న కాస్త సంతోషం నటిస్తూ 'తమరు గా వక్కరికే అంటున్నారు-మరి మిగతా నాసాటోళ్ళ మాటో ఆళ్ళకు నేను అన్నాయం చేయలేను అండి' అన్నాడు.

ఆదిసరేలేరా ! నేను వెళ్ళి మంత్రిగారితో చెప్పాను అంటే యిక ఏ వాయిదాలూ వుండవు, ఏ బాకీలూ వుండవు. మీ అందరికీ సాయం చేస్తానని హామీ యిస్తున్నాను. అందుచేత నా మాటని రేపు సాయింకాలం నాలుగ్గంటలకల్లా నువ్వూ నీ బృందం అందరూ రిక్షాలకు తలో బెండా కట్టుకుని రండి ఇంకో విషయం రోయ్ మనిషికోగ్లాస్ అదే...మన గవర్నమెంటోరు తయారీ సాట్ని కొట్టించేయ్, డబ్బులు నేనే యిస్తానులే జండాలూ అవీ అన్నీ పంపిస్తాను.

THERE IS JOY

WHERE THERE IS

HIGH PRESSURE WATER SYSTEM



Sugijo

DEEP WELL PUMP SETS

JOTHI

Engineering Works

Industrial Estate

MADURAI-625 007.

SEI

✓ మోటారులు, ✓ పంపులు,

✓ మోనోబ్లాక్‌లు.

వ్యవసాయానికి, పరిశ్రమలకు

అత్యుత్తమమైనది.





: తయారించువారు :

సదరన్ ఇంజినీరింగ్ ఇండస్ట్రియల్స్

343, అవనాశి రోడ్డు-కొయంబత్తూరు-641037.

★

బ్రాంచీలు :—

30, తంబుచెట్టి వీధి, మదరాసు-600 001.

88, అరుణాచల ఆచారివీధి, సేలం-636 001.

దక్షిణప్రాంతానికి విక్రయ ఏజెంట్లు :-

గార్డన్ ఉడ్ రాఫె ఏజెన్సీస్ (ప్రై) లిమిటెడ్,

7/21, బీచ్ రోడ్డు, మదరాసు-600 001.

పైగా నువ్వేమీ ఊరికే కష్టపడి పోతున్నట్లు బాధ పడక. మీకు ఒక్కొక్కరికి పదిరూపాయలు చొప్పున, నీకు మాత్రం పాతిక రూపాయలు యిస్తాను. అందుచేత మీ రందరూ సాయంకాలం గ్రౌండులోకి వచ్చి 'అప్పారావుగార్కి జై!' 'అప్పారావుగార్కి జై' అంటూ గట్టిగా నినాదాలు చేయాలి.

చిత్తం తమరి మాట కాదంటామా కాదని ఈ వుల్లో వుండగలమా అని ఆ మాత్రం అనలేమా 'అప్పారావుగోర్కి జై! అప్పారావు గోర్కి జై' అన్నాడు రంగన్న.

ఓరేయ్ రంగన్నా! చాలురా! యింత గట్టిగా చాలులే. యిక ఇక్కడ అరవకు. రేపు అక్కడే అందువు గాని వస్తాను అంటూ లేవబోయాడు.

రంగన్న లేస్తూ, అయ్యా! తమరి గుర్తు వసిగాడు అదేరా 'గుడ్లగూబ' గుర్తు మనదే, తెలీదా అన్నాడు.

'గుడ్లగూబ గుర్తుకే మనవోటు' అప్పారావు గోర్కి జై! అంటూ మళ్లీ డ్రిల్ చేసాడు రంగన్న.

'అన్నది. చాలురా రంగన్న. ఈ మాత్రం చాలు. రేపు యిట్లాగే గాని మీటింగ్‌లో గ్రౌండు దగ్గర అన్నా వంటే మనం గెలవటం ఖాయం. మీలాంటి వారు నా వెనకన్నారంటే యిక ప్రజల వోట్లన్నీ నాదేయ్.

'అమ్మమ్మ! తమరు గెలవకపోవట మేంటిసార్! మీరు పెద్దవులు తప్పకుండా మీరే గెల్చేత్తారు. ఆఁ... అన్నట్టు మరిమీరు ఆ జండాలూ డబ్బులూ పంపించండి వెళ్ళి నేను మీ పని మీదే వుంటాను. అందరికీ కబుర్లంపి అల్లందర్నీ ఒప్పించాలి గదా?

ఆఁ! అలాగే మరి వెళ్ళొస్తాను అంటూ లేచాడు అప్పారావు. ఆఁ రంగన్నా! ప్రొద్దున్నే మా బామ్మర్ది చేత జండాలు, గుర్తులు, డబ్బులు పంపిస్తాను. నువ్వు మాత్రం ఏర్పాట్లన్నీ చాలా పగడ్బందీగా చేయాలి.

ఆఁ! వెళ్ళిరండి బాబు! ఆఁ! అన్నట్టు ధర్మపెద్దవులు మరిపుడు మంజేసుకుంటేనేగాని నోటమాట రాదు- పైగా ఈ ఆనందం తట్టుకోలేను అందుచేత ఓ పదిప్పించండి' అన్నాడు రంగన్న.

అప్పారావు తడుముకోకుండా జేబులో నుండి పది రూపాయలనోటు తీసి రంగన్నచేతిలో వుంచి, ఆఁ!

అంతా జాగ్రత్త! అంటూ వెళ్ళిపోయాడు.

అలాగేసార్! కానీ ఈ వది అందులో తగ్గించమాకండి అన్నాడు రంగన్న. అయినా యీ మాటలేవి బహుశా అప్పారావుకు వినిపించనేలేదు.

♦ ♦ ♦

అనుకున్న ప్రకారం అప్పారావు తన కామ్యర్థి చేత డబ్బు, జండాలు పాంప్లెట్స్ అన్నివంపించాడు. రంగన్న కూడా మాట ప్రకారమే రిక్షా అన్నింటికి తలో జండా కట్టి పాంప్లెట్స్ పెట్టుకుని నాలుగ్గంటలకల్లా గ్రౌండులో తన సాటివారితో హాజరైనాడు. మీటింగు ఆశించినట్లుగానే జయ ప్రదంగానే ముగిసింది. అప్పారావు చాలా ఆనందపడిపోయి రంగన్నకి మరో సీసా సీసు నరుకు యిప్పించాడు.

♦ ♦ ♦

రెండ్రోజులు గడచిపోయింది. యిక రెండో పార్టీ తరపున పోటీచేసే వ్యక్తి పేరు గోపాలరావు. యీ గోపాలరావు రంగన్న పనితనంచాలా సార్లు చూశాడు. మరల అప్పారావు మీటింగు దగ్గర చూసాడు. యిక లాభం లేదనుకుని తన మీటింగుకు కూడా రంగన్ననే ఒప్పించి రప్పించి మొన్నటిలాగే చేయించాలనుకుని అన్నిపనులూ అందరికీ ఒప్పచెప్పి రంగన్నకని మాత్రం తనే స్వయంగా చేయ తలంచుకొని రంగన్న యింటికి వచ్చి-

'ఒరేయ్ రంగా! నేనురా గోపాలరావుని' గట్టిగా పిల్చాడు.

'ఏంట్రోయ్ గోపాలం! రా...రా...కూర్చో అంటూ రిక్షాసీటు తెచ్చి వేసాడు రంగన్న.

ఒరేయ్ మనలో మనకు ఈర్ష్యాదలేంటిరా! ఆఁ... మనకు యిలాటియ్యంటే అసలే గిట్టవు. యియ్యాళ నేను నీయింటికి వొచ్చాను. రేపును నువ్వు నాయింటి కొత్తావ్ ఏటంటావు. అందుచేత యింతకూ నేను చెప్పొచ్చేదేంటంటే నేను మీవోడ్ని. మనం అంతా ఒక కులం వోళ్ళం. పైగా చిన్నప్పటి నుండి ఫ్రెండ్స్మి. ఏదో నా ఖర్మకాలి రాచకీయాల్లోకి దిగాను. నీ బుద్ధి బాగుండి రిచ్చాతొక్కుతున్నావ్. యింకో యినయం మనలాంటి పేదోడు గెలిత్తే నే మనవాడా-మన ప్రజలూ-మన పేదోల్ల బతుకులూ బాగుపడ్తాయ్. పేదోళ్ళ నాయ

C.K.C

ELEPHANT BRAND



Carnataka Knitting Co.

TIRUPUR - 638 602.

★

Sales Depot :

No. 4-6-213, PAN BAZAAR,

SECUNDERABAD - 500 003.

కదే నిజమైన ప్రజా నాయకుడురా, ఈ డబ్బున్న అంజా కొడుకులను గెలిపించినా అల్లు మనకు మళ్లీ ఎలచ్చన్లు వొచ్చేవరకూ ఎడ్రసు లుండవురా. అందుచేత మీది... మనయ్యి మనపేట ఓట్లన్నీ నాకు పడేలా చేయాల్రా ఈ పేటలో నీ మాటంటే అల్లందరికీ యేదవాక్కు.

'పొగిడేయకురా బాబు! నా మాట నా మాట ఎవడెంతాడు ఈ వాడలో ఈ మద్ద అందరికీ అను తెలివి తేటలు వచ్చేస్తున్నాయి గదా' అన్నాడు రంగన్న.

ఒరేయ్ రంగా! నీ తెలివి నాకు తెలుసురా. నీ మాట మీద ఆ వజల కెంత నమ్మకంవుందో నాకూ నీ మీద అంత నమ్మకం వుందిరా. పైగా మనది ఈనాటి బంధమా మన తాతలు మన తండ్రులు కలిసి తిరిగారు. ఒక వాడలో పుట్టారు. పైగా మనమేం పై వాళ్ళం కాదుగదా. అన్నాడు గోపాలరావు.

'అవును నిజమేరా గోపాలం! నువ్వన్న మాటా నిజమే. మనం అంతా యియ్యాళ మన కలంవోడికి ఓటొత్తేసే రేపు ఆడు మనల్ని ఆదుకుంటాడు కనీసం అగవడితే పలకరిస్తాడు. ఆ డెవడో ఆడి ఎనకాల తిరిగితే మాత్రం ఏం లాభం ఆడు అడుక్కుంటాడేటి. ఎలచ్చను అయిన మర్నాడే పట్నం వెళ్లిపోతాడు. హైద్రాబాద్ ఎళ్ళిపోయి మనందర్నీ మర్చిపోతాడు. అందుచేత నావోటూ నా పెళ్ళాం ఓటు నీకే...అన్నాడా రంగన్న తాళం వేస్తూ.

ఓ ఓటుతోంలేరు రంగన్నా! నీ రెండు ఓటులు గురించ్రా నేను వచ్చింది. ఈ మాత్రానికి నేను అడగాలేంటి నువ్వు నాకు తప్ప యింకెవ్వరికే ఎయ్యవని నాకు మాత్రం తెలీదట్రా ముఖ్య యిషయం ఏంటంటే మనోళ్ళు అందరూ చందాలు తీసుకుని ఆ గుర్తులు అయీ అచ్చేయించారుగదా పార్టీ వోళ్ళు డిపాజిట్లు కట్టికొంత చేతికిచ్చారు ఖర్చుకని. అందుచేత నీవంతు సాయింగా మనోళ్ళందరినీ ఎనకాల తేలీ దగ్గరకు రప్పించి 'గోపాలరావుకు జై' అని పది సార్లన్నావంటే చాలురా!

ఒరేయ్! నాకేం! నారిచ్చా పట్టుకుని నీ ఎనకాల ఇప్పుడే వత్తాను కావాలంటే కానీ...కానీ...అల్లందరూ రప్పించాలంటే కొంచెం కట్టంరా గోపాలం'

అన్నాడు-రంగన్న ఏ మైనా రాబట్టాలనే ఆశతో-

ఒరేయ్: నాదగ్గర"డబ్బులు అవీ ఎలా వత్తాయిరా. నేనూ నీ పెట పేదోడ్నే కదా! అంటూ రంగన్న చేతులు పట్టుకుని 'ఒరేయ్ ఇవి చేతులు కావు కాళ్ళు అనుకోరా' అన్నాడు బ్రతిమాలుతూ.

ఒరేయ్! ముందా చేతులు వదిలేయ్! నే చెప్పేది కాస్త యినరా. మొన్న ఆ అప్పారావు యేదో కొంత ముట్ట చెప్పినాడు యియ్యాళ నేను ఆళ్ళని వూరికినే రమ్మంటే నువ్విచ్చినదేమో నేను కొట్టేశాను అనుకుంటారు పైగా మరి 'ఆ జండాలు లేసేసి నీజండాలు తగి

Estd. 1957 Phone: 373

ఎల్లప్పుడూ.....

మా ప్రసిద్ధి చెందిన,

బంకాళాలు, బెడ్‌షీట్లను

ఉపయోగించండి,

ఆంధ్రప్రదేశంలో, మా ప్రతినిధిగా చేరుటకు సమర్థులైనవారి నుంచి

దరకాస్తు కోరబడుచున్నాము.

: తయారించువారు :

Rainbow Industrials

P. B. No. 261 :: BHAVANI - 638 302.

లించాలి' అప్పూట పని మానేసి నీపనికి కావాలిగా అన్నాడు.

ఓస్! దానికేం వుందిగానీ నాది పేద పార్టీ అల్లలాగా నుండు కొట్టించలేను. పదులూ-పాతికలూ యిస్తాను. అందుచేత తలా అయిదు రూపాయలు యిస్తాను. మీరంతా దయచేసి నా ఎనకాల రావాలి. తప్పదు మరి అయినా నేను యిచ్చిన డబ్బులు మీకు మిగిలిపోవుగాని మీ పాయం మాత్రం నాకు అయిదు సంవత్సరం దాకా మిగిలిపోద్ది. నేను గెల్చిన ఎంటనే ముఖ్య మంత్రిగారితో చెప్పి తలో రిక్షా వచ్చేటట్లు చూత్తాను... చూత్తాను కాదు... యిప్పిత్తాను > వర్నమెంటును ఒప్పించి నువేను మరో రకంగా అనుకోకు. నీకు నా కొడుకుపేరు మీద త్రాసి మీకు రిచ్చాగాని లేకపోతే ఆ రిచ్చా సొమ్ము గాని నీకు వచ్చేలా చేత్తాను. మన వాడలో వున్న అళ్ళందరికీ వుంటానికి యిల్లులు కట్టిత్తాను. అన్నాడా గోపాలరావు.

రంగన్న ఎర్రోడిలా మొఖం పెట్టి అదెలారా! రెండు రిచ్చాల సొమ్ము తీసుకుని ఒక రిచ్చాకొంటె ఎలారా! గవుర్నమెంటోళ్ళు రిచ్చాలు చూపించ మంటె. అన్నాడు అనుమానంగా.

'ఓరి ఎర్రి మొఖమా! మరి మనం యమ్మెల్యే అయేది ఎందుకురా. అలాంటి యన్ని నర్దుకోడానికి మన బంధువులకు, చుట్టాలకు వుద్యోగాలు ఏయించుకోడాన్కి, అందుచేత నువ్వేమీ అలాంటి బెడద పెట్టుకోమాక. ఆ యిషయాలన్ని నాకు వదిలేయ్' అన్నాడు గోపాలరావు.

సరేలే! నీమాట కాదంటానా! నువ్వెల్లు. రేపు సుద్యాన్నం నాలుగంటలకు మనపేట రామాలోరి గుడి దగ్గర నుండి బయలుదేర్దాం. నువ్వు ముందు నడిస్తే నీ ఎనకాల నేనూ 'నా ఎనకాల నాముతా సైన్యంలా' చేత్తాం ఇక నువ్వు నిశ్చింతంగా వుండు. నేను ఎల్లి అల్లందర్నీ కూడ గొట్టుకుని యిషయాలన్ని అల్లకు చెప్పి ఒప్పిత్తాను. 'ఆఁ మరి మరి ఓ అయిదుంటే యిత్తావేటి అపోఁ' అడిగానని ఏమీ అనుకోమాక. చుక్కడితేగాని నోట మాట రాదు. పై పెచ్చు నువ్వు చెప్పిన యిషయాల్ని అచ్చరం తొల్లుపోకుండా అల్లందరికీ చెప్పాలి నేపోతా నువ్వెళ్ళు' అన్నాడు రంగన్న.

(4)

ఛ...ఛ... నా దగ్గర అయిదురూపాయు లుండవేట్రా నేనంత పిసినారోన్నను కంటున్నావా, అంటూ జేబులో నుంచి తీసి 'యిదిగో ఎళ్ళి త్వరగా అన్ని ఏర్పాట్లన్న చూసుకో, కత్తాను అంటూ వెళ్ళిపోయాడు గోపాలరావు వెనక్కు చూడకుండా-

* * *

మాట ప్రకారం రంగన్న తన వాళ్ళతో వెళ్ళి గోపాలరావు మీటింగును కూడా దిగ్విజయం చేసాడు. అంతే కాదు అదే విధంగా అని యోజక వర్గంలో నిల్చిన అందరి వ్యక్తుల వెంక రిచ్చాలతో వెళ్ళి ఎన్నికలు పుణ్యమా అంటూ ఓ నాలుగు రాళ్ళూ నాలుగు గ్లాసులూ కొట్టేశారు రిచ్చాశాళ్ళంతా. రోజుకో పార్టీ మార్చే మన రాజకీయ నాయకులకు పూటకో జండా పట్టే రంగన్నలాంటి వాళ్ళు ఎన్నికలొచ్చిన ప్రతిసారి అవసరమే, పనిలేని రిచ్చా వాళ్ళకు కూడా రంగన్నలాంటి లీడరు అవసరం ఎంతైనా వుంది.

SNA

మీ కొరకు...

మేము

తయారిస్తున్నాము.

శ్రీ నిత్యా బనియన్లు

* బనియన్లు - జెట్టీలు,

* పాస్సి కలర్ రకాలు,

: తయారించువారు :

Sri Nithya Hosieries

11-C, Ramaiah Colony,

TIRUPUR - 638 602.

Stockists :-

G K Banians

Vastralatha, Vijayawada - 520001.